క్లుప్తంగా

సీసీ కెమెరాలతో నేరాలకు చెక్



నర్మెట: గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలకు, దొంగతనాలకు చెక్ పెట్టవచ్చని సీఐ పాటి నాగబాబు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో మండలంలోని సూర్యబండతండాలో ఏర్పాటు చేసిన 5 సీసీ కెమెరాలను సర్పంచ్ భూక్యనీలా లాలు, ఎస్సై గైకాడి అనిల్ కుమార్‌తో కలసి సోమవారం ఆయన ప్రారంభించారు. గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

చంద్రబాబు రిమాండ్‌పై ప్రజల్లో హర్షం



జనగామ రూరల్: నారా చంద్రబాబు నాయుడుకు రిమాండ్ పొడిగించడంపై రెండు రాష్ట్రాల ప్రజలు సంతోషం వ్యక్త చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు బొడ్డు ప్రవీణ్ అన్నారు. రిమాండ్ పొడిగించిన నేపథ్యంలో సోమవారం పట్టణంలోని వైఎస్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పండ్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. నాయకులు శ్రీకాంత్, వంశీ, సురేష్, నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

గణనాథుడికి 221 రకాల నైవేద్యాలు



పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని విఘ్నరాజ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గణనాథుడికి 221 రకాల నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. గుడివాడ చౌరస్తాలో మహా అన్నదానం నిర్వహించారు.

విఘ్నేశ్వర మండపం వద్ద దేశభక్తిని చాటిన యువతులు




స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లిలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపం అలంకరణలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులైన యువతులు చిలగాని హాసిక, రోషిణి దేశభక్తిని చూపారు. జాతీయ జెండాలోని మూడు రంగులు వచ్చేలా గణనాథుడి మండపాన్ని ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రయాన్–3 భారత్ విజయవంతంగా చేయడం సంతోషకరమని, అందుకే తాము గణపతి మండపాన్ని జాతీయ జెండాలోని మూడు రంగులు వచ్చేలా అలంకరించినట్లు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు

బచ్చన్నపేట: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని క్లబ్ రీజనల్ చైర్మన్ కదిరి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోచన్నపేటలో జోన్ చైర్మన్ తీగల సిద్ది మల్లయ్య, మేకల బాలగంగాధర్‌రెడ్డి సహకారంతో బాడీ ఫ్రీజర్‌ను అందించారు. సర్పంచ్ గట్టు మంజుల, ఎంపీటీసీ మామిడి అరుణ, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, మంచాల రవీందర్, తిరుపతిరెడ్డి, ఫిరాజ్, తిరుమలరెడ్డి ఉన్నారు.

పేదల పాలిట సంజీవని సీఎంఆర్‌ఎఫ్



స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం సహాయనిధి పేదల పాలిట సంజీవని అని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధి గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి వచ్చిన రూ.4.81 లక్షలు విలువైన చెక్కులను సోమవారం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సర్పంచ్ తాటికొండ సురేష్, నాయకులు తోట సత్యం, పెంతల రాజ్‌కుమార్, భైరు బాలరాజు, చింత శ్రీను పాల్గొన్నారు.

వెంకటస్వామి మృతి తీరనిలోటు

రఘునాథపల్లి: బీఎస్‌ఎన్‌ఎల్ రిటైర్డ్ డీఈ, హైకోర్టు న్యాయవాది, బీఆర్‌ఎస్ నేత బొల్లపల్లి వెంకటస్వామి మృతి తీరనిలోటని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని కోమళ్లలో ఇటీవల వెంకటస్వామి మృతి చెందిన విషయం విధితమే. కాగా, సోమవారం దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుబీకులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటస్వామి బీఆర్‌ఎస్ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు.

పరిసరాల శుభ్రత పాటించాలి



చిల్పూరు: ర్యాలీలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు



బచ్చన్నపేట: మట్టిని సేకరిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

చిల్పూరు: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని మల్కాపూర్‌లో సోమవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ వంశీ, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, వెన్నం మాధవరెడ్డి, అలుగు అశోక్, ఊరడి సతీష్, కింగర్ల మల్లేష్, వరప్రసాద్, వెన్నం రవీందర్‌రెడ్డి, లింగారెడ్డి, మేడ్చల్ రమేష్, బోగం సతీష్, అంగన్‌వాడీ టీచర్లు మేడ్చర్ల వీణ, మంతెన విజయరాణి, రోజ, జ్యోతి, అరుంధతి పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం..

రఘునాథపల్లి: గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని, ఇందుకు గ్రామస్తులందరూ సహకరించాలని రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది ప్లాస్టిక్ నివారణ, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, తడి, పొడిచెత్త సేకరణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో అనేక నష్టాలు ఉన్నందున గ్రామంలో పూర్తిగా నిషేధించాలన్నారు. పరిశుభ్రతతో రోగాలు దరిచేరవన్నారు. పంచాయతీ కార్యదర్శి కవిత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గ్రామాల్లో 'స్వచ్ఛ' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు ప్లాస్టిక్ వస్తువులు వాడొద్దని, మట్టితో చేసిన పాత్రలను ఉపయోగించాలని అవగాహన కల్పించారు. అనంతరం పలు ఇళ్లలో మట్టిని సేకరించారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం సమృద్ధికి ప్రభుత్వం కృషి



మహిళలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న సావిత్రి

దేవరుప్పుల: మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. సోమవారం మండలంలోని కడవెండిలో దొడ్డి కొమురయ్య స్మారక భవన్‌లో మంత్రి దయాకర్‌రావు ప్రత్యేక కార్యాచరణలో సెర్ప్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తయిన మూడో బ్యాచ్ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు పోతిరెడ్డి బెల్లైనారెడ్డి, బాలునాయక్, ఎంపీటీసీ సభ్యురాలు దుబ్బాక కవిత రత్నాకర్‌రెడ్డి,ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్ ,రైతు కో ఆర్డినేటర్ లీనారెడ్డి, ఐకేపీ ఏపీఎం వెంకట్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు నల్ల ఉమ, సీసీ రామచంద్రు, వీఓఏలు భిక్షపతి, మల్లయ్య, సరళ, అనిత, ట్రైనర్ మాధవి పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ'లను సద్వినియోగం చేసుకోవాలి

కౌమర దశ నుంచి పుట్టిన ప్రతి శిశువుకు ఓనమాలు నేర్పే వరకూ విస్తృత సేవలు అందించే అంగన్‌వాడీ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. మండలంలోని ధర్మగడ్డతండాలో పోషణ మాసోత్సవాలు పురస్కరించుకొని గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనం, అక్షరభ్యాసం చేపట్టారు. సర్పంచ్ సునీత, ఉపసర్పంచ్ స్వప్న, ఏసీడీపీఓ విజయలక్ష్మి, వీఓల అధ్యక్షురాలు గోరమ్మ, హెచ్ఎం వరప్రసాద్, సూపర్‌వైజర్లు ప్రకాష్, శ్రీదేవి, ఎఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు స్వరూపరాణి, సుజాత పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాలు ఎంచుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: పిల్లలు విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని ప్రణాళికతో కష్టపడి చదవాలని ఘన్‌పూర్ ఏసీపీ ఎస్.శ్రీనివాసరావు అన్నారు. 'గుడ్ హ్యాండ్ రైటింగ్' కోసం శివునిపల్లి ఎంపీపీఎస్ హెచ్ఎం ఎండీ.తహసీన్ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక బరోడా బ్యాంకు వినాయకమండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మొత్తం 72 మంది విద్యార్థులకు స్థానిక పావని బుక్‌స్టాల్ యజమాని లక్ష్మీనారాయణ సమకూర్చిన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, ఉపాధ్యాయులు మధుబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి వినతి



రఘునాథపల్లి: మండలాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం మణికంఠ బీఆర్‌ఎస్ యూత్ నాయకులతో సోమవారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి వినతి పత్రం అందజేశారు. మండలంలోని ప్రధాన సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించినట్లు జెడ్పీటీసీ తెలిపారు.

వాహన తనిఖీల్లో రూ.9.50 లక్షలు స్వాధీనం



వాహనాల తనిఖీలో ఏసీపీ తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్‌లో జాతీయ రహదారిపై పల్లగుట్ట క్రాస్‌రోడ్డు సమీపాన ఉన్న ఓ దాబా హోటల్ వద్ద సోమవారం పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.9.50 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్న సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాలు.. రానున్న ఎన్నికల దృష్ట్యా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఘన్‌పూర్‌లో ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్సైలు వాహనాల తనిఖీలు చేపట్టారన్నారు. తనిఖీల్లో వివిధ వాహనాల్లో వెళ్తున్న నలుగురి వద్ద నుంచి ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న మొత్తం రూ.9.50 లక్షలు నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. నగదును తదుపరి చర్యలు నిమిత్తం ఐటీ విభాగానికి పంపిస్తామన్నారు. సంబంధిత పత్రాలను ఐటీ విభాగం వారికి చూపించి డబ్బులు తీసుకోవచ్చని తెలిపారు.

లాభసాటి పంటల సాగుపై దృష్టి పెట్టాలి

దేవరుప్పుల: రైతులు దీర్ఘకాలిక లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ పాలకుర్తి ఏడీఏ పరశురాములు అన్నారు. సోమవారం మండల పరిధి పలు గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన అనంతరం ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషమ్‌తో ఆయిల్‌పామ్ సాగు కార్యాచరణపై సమీక్షించారు. ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధిలో భాగంగా నిత్యావసర సరుకుల ఉత్పత్తికి తోడ్పాడు అందిస్తోందని, అందులో భాగంగా తొర్రూరు గ్రామంలో ఆయిల్‌పామ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న రైతులకు ఉచితంగా ఆయిల్‌పామ్ మొక్కలు, డ్రిప్ పరికరాలు ఇతరులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీపై ఇవ్వడంతోపాటు మూడేళ్ల వరకు మొక్కల పెంపకం నిర్వహణ ఖర్చులు, మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు



మాట్లాడుతున్న ఫర్వేజ్

జఫర్‌గఢ్: ఈ నెల 29, 30 తేదీల్లో మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ ఎండీ ఫర్వేజ్ పేర్కొన్నారు. మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీల నిర్వహణపై పాఠశాలలో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 14 నుంచి 17 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. పాఠశాల నుంచి తప్పనిసరిగా జనన ధ్రువీకరణ పత్రాన్ని తీసుకరావాన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కొండ రవి, యాదగిరి, రాజు, మనోహర్, శ్రీనాథ్, సుమలత, శ్రీలత, వెంకన్న, రవితో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

జఫర్‌గఢ్: తమ్మడపల్లి(జీ) శివారు ఎస్సీ కాలనీ నుంచి మండల కేంద్రం వరకు అదనపు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని హనుమకొండలో కలిసి వినతిపత్రం సోమవారం అందజేశారు. దీనికి శ్రీహరి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

బీసీలకు 60 నుంచి 70 సీట్లు బీఎస్పీ ఇస్తుంది

జనగామ రూరల్: బహుజన్ సమాజ్ పార్టీ బీసీలకు 60 నుంచి 70 వరకు సీట్లు ఇస్తుందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ నీర్మాల రత్నం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేరుపోతుల కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గోపిరాజుపల్లిలో చిలుముల అర్జున్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

ముదిరాజ్‌లకు చట్టసభల్లో స్థానం కల్పించాలి

తరిగొప్పుల: ముదిరాజ్‌లకు చట్టసభల్లో స్థానం కల్పించాలని, జనగామ టికెట్ ముదిరాజ్‌లకు కేటాయించాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సుంకరి నర్సింహులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం తలపెట్టిన ముదిరాజ్ చైతన్య సదస్సుకు మండలకేంద్రం నుంచి ముదిరాజ్ నాయకులు బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు.

ఆధార్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

చిల్పూరు: ఆధార్ నమోదును పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ పంతం రాజ్‌కుమార్, ఆదార్ జిల్లా కోఆర్డినేటర్ మోహన్ పాల్గొన్నారు.

దర్యాప్తు

పాలకుర్తి టౌన్: గత కొద్దికాలంగా పాలకుర్తి మండలం పరిధిలో కొంత మంది రాజకీయ నాయకులపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు, కార్యర్తలు సోషల్ మీడియాలో పార్వర్డ్ చేసే పోస్టులు, మెసేజ్‌లు, ఫొటోలు, వీడియో, ఆడియోలకు సంబంధించి పూర్తి విషయం తెలుసుకున్నాకే పోస్ట్ చేయాలని అన్నారు. సీఐ విశ్వేశ్వర్, ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

దేవరుప్పుల : తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మ అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా సోమవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యా వలంటీర్ల వేతనాలు, డిజిటల్ విద్యాబోధనకు ఎల్‌ఈడీ టీవీ, డిజిటల్ వికీపీడియా, ప్రాథమిక అంశాలతో కూడిన డిజిటల్ పుస్తకాలను అందజేశారు. హెచ్ఎం అంబటి అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్‌శర్మను సత్కరించారు. ఉపాధ్యాయులు ఉమారాణి, ఉషారాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

పాలకుర్తి టౌన్: బీజేపీ పూర్వ జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యాయలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మహేందర్, శ్రీకాంత్, రవికుమార్, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

'మహిళా బిల్లును రద్దు చేయాలి'

బచ్చన్నపేట: పార్లమెంటులో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే అనుకూలంగా ఉన్నదని అలాంటి బిల్లును వెంటనే రద్దు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుర్ల కిష్టయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

సంక్షిప్త సమాచారం

రామేశ్వరం కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

కొడకండ్ల: రామేశ్వరం గ్రామ కాంగ్రెస్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ తెలిపారు. అధ్యక్షుడిగా గుగులోత్ నర్సింహ నాయక్, ఉపాధ్యక్షులుగా నర్ర మహేష్, యార సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ బాలాజీనాయక్, కోశాధికారిగా దేవేందర్, సహాయ కార్యదర్శిగా సురేందర్, బీసీ సెల్ అధ్యక్షుడిగా గువ్వ నరేష్, మహిళ అధ్యక్షురాలిగా భానోత్ సునీత, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా రాంసింగ్, యూత్ అధ్యక్షుడిగా రామచంద్రు ఎన్నికయ్యారు.

దళితుల భూములు లాక్కోవద్దని వినతి

పాలకుర్తి: కుల సంఘాల భవనాల నిర్మాణం కోసం సర్వే నంబర్ 566లోని భూములు లాక్కోవద్దని దళితులు కోరారు. ఈ మేరకు సోమవారం పాలకుర్తిలో ఆందోళన చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా భూములు మాకే ఇవ్వాలని అన్నారు. దళితుల ఆందోళనకు సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, బహుజన కులాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు గుమ్మడి రాజుల సాంబయ్య మద్దతు తెలిపారు. సోము, శ్రీధర్, ప్రశాంత్, ఎల్లయ్య, హరీష్ సమ్మయ్య, సూరమ్మ పాల్గొన్నారు

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

కొడకండ్ల: రంగాపురంలో రూ.5 లక్షలతో నిర్మించే యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ భానుకిరణ్, సర్పంచ్ వల్లూరి సైదులు,మండల కోఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్, సొసైటీ వైస్ చైర్మన్ సోమరాములు, సోనాబాబు పాల్గొన్నారు.

భూమి పూజ

చిల్పూరు: మండలంలోని కొండాపూర్‌లో మహిళా కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు సర్పంచ్ లొడెం రజితరవీందర్ సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడ సంపత్, గాలి కనుకయ్య, అరుణశోభ, అరుంధతి, బుజ్జమ్మ, వీరన్న, దేవేందర్, వేణు, గాలి ప్రవీన్, గూళ్ల ప్రకాష్, బూర రాజు, వీరన్న, రాజయ్య, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

'అగ్నిపథ్'కు ప్రశాంత్ ఎంపిక



రఘునాథపల్లి: మండలగూడెం గ్రామానికి చెందిన బోళ్ల ప్రశాంత్ అగ్నిపథ్ (ఆర్మీ) ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కేంద్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఫలితాల్లో ప్రశాంత్ నియామకమయ్యాడు. అగ్రిపథ్ ఉద్యోగానికి కుమారుడు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: నమిలిగొండ గ్రామానికి చెందిన గాదె భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, బీజేపీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు.

పార్టీ బలోపేతానికి పాటుపడాలి

లింగాలఘణపురం: గ్రామాల్లో సీపీఎం బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు పాటు పడాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు రాపర్తి రాజు కోరారు. సోమవారం కుందారంలో గ్రామశాఖ సమావేశం పాలమాకుల యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తూటి దేవదానం, శంకరయ్య, ఎల్లయ్య, భాస్కర్, భిక్షపతి, రవి, విజయ, వెంకటమ్మ, జయమ్మ, సోమయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

కొండగట్టుకు బయలుదేరిన మాలధారులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన హనుమాన్ మాలాధరణ చేసిన భక్తులు 18 మంది సోమవారం ఘన్‌పూర్ నుంచి సుప్రసిద్ధ కొండగట్టు పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మండలపూజ(41 రోజులు)కు హనుమాన్ మాలాధారణ వేసుకున్న భక్తులు స్థానిక అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద గురుస్వామి పాండుస్వామి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. హోమం పూజ, ఇరుముడి పూజ చేపట్టి కొండగట్టుకు వెళ్లారు.

జీపీ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

దేవరుప్పుల: పంచాయతీ కార్మికులకు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదని సీఐటీయూ మండల కార్యదర్శి బస్వ రామచంద్రు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జీపీ కార్మికులకు మంత్రి దయాకర్‌రావు ఇచ్చిన హామీ అమలు పర్చకుంటే సమ్మె చేస్తామనీ డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ టి సురేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

సమ్మె నోటీస్ అందజేత

కొడకండ్ల: గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల డిమాండ్లను నేరవేర్చనందుకు సమ్మె చేయనున్నట్లు ఆ సంఘం నాయకులు నూనెముంతల యాకన్న, శ్రీనివాసచారి, అయిలయ్య, వెంకన్న తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 2 నుంచి మళ్లీ సమ్మెబాట పట్టనున్నట్లు ఎంపీడీఓకు సోమవారం వారు సమ్మె నోటీసు ఇచ్చారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఘన్‌పూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస అన్నారు. పాంనూర్‌లో ఘన్‌పూర్ పీహెచ్‌సీ డాక్టర్ మానస ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 92 మందికి బీపీ, షుగర్, వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ కోతి రేణుకరాములు, ఎంపీటీసీ రజితరాజిరెడ్డి, సీహెచ్ఓలు సాంబయ్య, వెంకటస్వామి, డీపీఎంఓ మురహరి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించాలి



మాట్లాడుతున్న రాణిరుద్రమదేవి

జనగామ: కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి అన్నారు. 'తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్ర' అనే అంశంపై సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. తొలుత పండిట్ దీన్ దయాళ్ శర్మ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్‌ఈడీ స్క్రీన్‌లో గడిచిన తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన నిధులు తదితర వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ఉడుగుల రమేష్, సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, బేజాడి బీరప్ప, మహేందర్, కౌన్సిలర్స్ హరిచంద్ర గుప్తా, శ్రీలత, మైపాల్, కొంతం శ్రీనివాస్, గుజ్జుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: ఏపీ గ్రామీణ వికాస బ్యాంకు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకులకు కస్టమర్లే దేవుళ్లని ఏపీజీవీబీల చైర్మన్ కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని పాత గాంధీ చౌరస్తా వద్ద ఉన్న ఘన్‌పూర్ ఏపీజీవీబీ బ్యాంకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతన భవనంలోకి మార్చారు. ఈ మేరకు సోమవారం నూతన భవనంలో ఏర్పాటు చేసిన బ్యాంకును ముఖ్య అతిథిగా చైర్మన్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా ఏపీజీవీబీలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వివిధ రకాల సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భువనగిరి రీజినల్ మేనేజర్ పి.సమత, బిజినెస్ ఎస్ఎం ఎ.నాగమల్లేశ్వర్‌రావు, ఆపరేషన్స్ ఎస్ఎం కె.హెచ్.నాయక్, ఘన్‌పూర్ బ్రాంచి మేనేజర్ పి.సురేష్, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ నర్సింహులు, బ్యాంకు సిబ్బంది శ్రీనివాస్, షామిల్, అనీత, పి.రవిచందర్, ఫయాజ్, వార్డు సభ్యులు నీలం సుజాతసుధాకర్, బొల్లు లక్ష్మి, మధు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు



చిల్పూరు: చిన్నపెండ్యాలలోని బీసీ కాలనీలో..

జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



రఘునాథపల్లి: అన్నదానం ప్రారంభిస్తున్న సర్పంచ్ శివకుమార్



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో మట్టి గణపతి వద్ద పూజ చేస్తున్న భక్తులు

పాఠశాల మరమ్మతుకు చేయూత నివ్వండి



నర్మెట: శిథిలావస్థలో అమ్మాపురం పాఠశాల

నర్మెట: విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదుల మరమ్మతులకు దాతలు చేయూతనందించి పాఠశాలకు పూర్వవైభవాన్ని అందించాలని హెచ్ఎం మంజులాదేవి కోరారు. మండలంలోని అమ్మాపురంలో ఆరు దశాబ్దాలకు పూర్వం నిర్మించిన ప్రాథమికోన్నత పాఠశాల క్రమంగా ఉన్నత పాఠశాలగా మారింది. ఈక్రమంలో గత ఐదేళ్లుగా క్రమేణా తరగతిగదులు పూర్తి శిథిలావస్తకు చేరుకున్నాయి. దీంతో వందల సంఖ్యలోని విద్యార్థులు పదుల సంఖ్యలోకి చేరింది. దీంతో స్పందించిన పూర్వవిద్యార్థులు తమవంతుగా సేకరించిన విరాళాలు రూ. 3 లక్షలు సోమవారం బ్యాంకులో జమచేయడంతో పాటు మరమ్మతు పనులకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వైద్యం రాజగోపాల్, వాణీరాణి, బైరగోని శ్రీనివాస్ , సర్పంచ్ కుంటి జగన్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ మరో రూ.4 లక్షలు దాతలు అందించి చేయూత నివ్వాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

జఫర్‌గఢ్/స్టేషన్‌ఘన్‌పూర్: జఫర్‌గఢ్ మండలం కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న శానబోయిన పూజశ్రీ, స్టేషన్ ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని లయోల హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న జి.సోమేశ్వరి రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా పోటీల్లో ప్రతిభ కనబర్చిన వీరు ఈనెల 30న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు కూనూర్ స్కూల్ పీఈటీ యాదగిరి, లయోల పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ వేర్వేరుగా సోమవారం వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందరించారు. హెచ్ఎం ఎండీ.పర్వేజ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, గిరిజ, ప్రభాకర్, స్వరూప, వేణు, విజయశ్రీ, సిరాజ్, శంకర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీఈటీ సుధాకర్ పాల్గొన్నారు.